96. ఇన్నల్-లజీన-ఆమనూ-వ-తమి-లుస్-సాలిహాతి-
సయజ్-తలు-లహు-ముర్-రహ్మాను-వుద్దా. 97 ఫ-
ఇన్నమా-యస్-సర్నాహు-బి-లిసానిక-లి-తుబష్-షిర-
బిహిల్-ముత్త-ఖీన-వ-తున్-జిర-బిహీ-ఖౌమల్-లుద్దా.
98. వ-కమ్-అహ్-లక్నా-ఖబ్-లహుమ్-మిన్-ఖర్-నిన్-
హల్-తుహిస్సు-మిన్-హుమ్-మిన్-అహదిన్-ఔ-తస్-మ
ఉ-లహుమ్--రిక్-జా.

**సూరయే తాహా, మక్కీ, రుకూ-8, ఆయతె-135**

బిస్మిల్లా-హిర్రహ్మా-నిర్రహీమ్

1. తాహా. 2 మాఅన్--జల్నా-అలైకల్-ఖుర్-ఆన-లి-
తష్ఖా-3. ఇల్లా-తజ్-కిరతల్-లిమన్-యఖ్షా. 4. తన్-
జీలమ్-మిమ్మన్-ఖల-ఖల్-అర్జ-వస్-సమా-వాతిల్-
ఉలా. 5. అర్-రహ్మాను-అలల్-అర్-షిస్-తవా. 6. లహూ-
మా-ఫిస్-సమా-వాతి-వమా-ఫిల్-అర్జి-వమా-బైన
హుమా. వమా-తహ్-తస్-సరా. 7. వ-ఇన్-తజ్-హర్-బిల్-
ఖౌలి-ఫ-ఇన్నహూ-యఅ్-లముస్-సిర్ర-వ-అఖ్ఫా. 8.
అల్లాహు-లాఇలాహ-ఇల్లా-హువ-లహుల్-అస్-మా ఉల్-
హుస్నా. 9. వ-హల్-అతాక-హదీసు-మూసా. 10. ఇజ్-
రఆ-నారన్-ఫఖాల-లి-అహ్-లిహిమ్-కుసూ-ఇన్నీ-ఆనస్-
తు-నారల్-లఅల్లీ-ఆతీకుమ్-మిన్-హా-బి-ఖబ-సిన్-ఔ-
అజిదు-అలన్నారి-హుదా. 11. ఫలమ్మా-అతాహా-నూదియ-
యా మూసా. 12. ఇన్నీ-అన-రబ్బుక-ఫఖ్-లఅ్-నఅ్-లైక-
ఇన్నక-బిల్-వాదిల్-ముఖద్దసి-తువా.



إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَيَجْعَلُ لَهُمُ الرَّحْمٰنُ
وُدًّا ﴿٩٦﴾ فَإِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ الْمُتَّقِينَ وَتُنْذِرَ
بِهِ قَوْمًا لُدًّا ﴿٩٧﴾ وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُمْ مِنْ قَرْنٍ هَلْ تُحِسُّ
مِنْهُمْ مِنْ أَحَدٍ أَوْ تَسْمَعُ لَهُمْ رِكْزًا ﴿٩٨﴾ نصف

سُورَةُ طٰهٰ مَكِّيَّةٌ وَهِيَ مِائَةٌ وَخَمْسٌ وَثَلٰثُونَ آيَةً وَثَمَانُ رُكُوعَاتٍ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

طٰهٰ ﴿١﴾ مَا أَنْزَلْنَا عَلَيْكَ الْقُرْآنَ لِتَشْقٰى ﴿٢﴾ إِلَّا تَذْكِرَةً لِمَنْ
يَخْشٰى ﴿٣﴾ تَنْزِيلًا مِمَّنْ خَلَقَ الْأَرْضَ وَالسَّمٰوٰتِ الْعُلٰى ﴿٤﴾
الرَّحْمٰنُ عَلَى الْعَرْشِ اسْتَوٰى ﴿٥﴾ لَهُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْأَرْضِ وَمَا بَيْنَهُمَا وَمَا تَحْتَ الثَّرٰى ﴿٦﴾ وَإِنْ تَجْهَرْ بِالْقَوْلِ
فَإِنَّهُ يَعْلَمُ السِّرَّ وَأَخْفٰى ﴿٧﴾ اللّٰهُ لَا إِلٰهَ إِلَّا هُوَ لَهُ الْأَسْمَاءُ
الْحُسْنٰى ﴿٨﴾ وَهَلْ أَتٰىكَ حَدِيثُ مُوسٰى ﴿٩﴾ إِذْ رَأٰى نَارًا فَقَالَ وقف لازم
لِأَهْلِهِ امْكُثُوا إِنِّي آنَسْتُ نَارًا لَعَلِّي آتِيكُمْ مِنْهَا بِقَبَسٍ أَوْ
أَجِدُ عَلَى النَّارِ هُدًى ﴿١٠﴾ فَلَمَّا أَتٰىهَا نُودِيَ يٰمُوسٰى ﴿١١﴾ إِنِّي أَنَا
رَبُّكَ فَاخْلَعْ نَعْلَيْكَ إِنَّكَ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ﴿١٢﴾



96. నిశ్చయముగా నెవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో దేవుడు వారికి ప్రేమ నొసంగును. 97. నీవు ఖురాను మూలమున భక్తులకు సంతోషవార్త వినిపించుటకును వివాదములాడు ప్రజలను భయపెట్టుటకును దానిని నీ భాషలో సులువుగా మేమే చేసితిమి. 98. వీరికి ముందు గడచిన అనేక సంఘములను నశింపజేసితిమి. నీవు వారిలో నెవ్వనినైనను చూచుచున్నావా! లేక వారి మెల్లని శబ్దమైన వినుచున్నావా!

సూరయే తాహా 20 మక్కీ 135 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాడు నగు అల్లాః పేర.

1.తాహా. దీని వాస్తవమైన అర్థము సర్వజ్ఞుఁడగు దేవునకే యెఱుక. ఇది సూరాపేరు. కొందఱు ఓ మానవుఁడా! అని దీని అర్థము చేసి యున్నారు. 2. నీవు కష్టపడుటకై మేము ఖురానును నీకు పంపలేదు. 3. కాని దేవునికి భయపడునట్టి వానికి బోధనార్థము పంపితిమి. 4. భూమిని, ఎత్తైన ఆకాశములను, సృష్టించిన వానిచే ఖురాను పంపఁబడెను. 5. ఆ అమిత దయాళువు సింహాసనము నందాసీనుఁడాయెను. 6. అకాశముల లోను భూమిలోను ఆ రెంటి మధ్యలోను, పాతాళములోను ఉన్న సమస్తము ఆతనిదే. 7. నీవు గట్టిగ మాటలాడినచో (దేవునికి తెలియును). నిశ్చయముగ రహస్యమైన మాటయు మఱి దానికంటె నెక్కుడు రహస్యమైన మాటయు ఆతనికిఁ దెలియును. 8. అల్లాః దప్ప వేఱు పూజ్యుఁడు లేఁడు. ఆతని నామములు చాల మంచివి. 9. ఏమి మూసా విషయము నీకు తెలిసినదా! 10. అతఁడు అగ్ని చూచినపుడు తన యింటివారితో "మీరు వేచియుండుఁడు. నీకు అగ్గి కనఁబడినది. దాని నుండి మీవద్దకు కొఱివి తీసికొని వత్తును. లేదా అగ్నివద్ద దారిచూపు వానిని కనుఁ గొందును" అని పలకెను. 11.12. ఆ పిదప అతఁడు అగ్ని వద్దకు రాఁగా ఓ మూసా! నేను నీ ప్రభువను. నీవు నీ చెప్పులను వదలుము. (ఎందుకన) నీవు పవిత్రమైన తువా అను మైదానములో నున్నావు.

13. వ-అనఖ్-తర్తుక-ఫస్-తమిత్-లిమా-యూహా. 14.
ఇన్ననీ-అనల్లాహు-లా-ఇలాహ-ఇల్లా-అన-ఫత్-బుద్‌నీ-వ-
అఖి-మిస్-సేలాత-లి-జిక్‌రీ. 15. ఇన్నస్-సాతత-
ఆతియతున్-అకాదు-ఉఖ్-ఫీహా-లి-తుజ్-జా-కుల్లు-నఫ్-
సిమ్-బిమా-తస్‌తే. 16. ఫలా-యసుద్-దన్నక-తన్‌హా-
మల్-లా-యూమిను-బిహా-వత్-తబతే-హవాహు-ఫ-
తర్‌దా. 17. వమా-తిల్క-బి-యమీనిక-యా-మూసా. 18.
ఖాల-హియ-తసాయ-అత-వక్కఉ-అలైహా-వ-అహుష్షు-
బిహా-తలా-గనమీ-వ-లియ-ఫీహా-మఆరిబు-ఉఖ్రా. 19.
ఖాల-అల్-ఖీహా-యా-మూసా. 20. ఫ-అల్-ఖాహా-ఫ-
ఇజా-హియ-హయ్యతున్-తస్‌తే. 21. ఖాల-ఖుజ్‌హా-వలా-
తఖఫ్-స-నుఈ-దుహా-సీ-రత-హల్-ఊలా. 22. వజ్-
ముమ్-యదక-ఇలా-జనా-హిక-తఖ్-రుజ్-బైజాఅ-మిన్-
గైరి-సూఇన్-ఆయతన్-ఉఖ్రా. 23. లి-నురి-యక-మిన్-
ఆయా-తినల్-కుబ్రా. 24. ఇజ్-హబ్-ఇలా-ఫిర్‌ఔన-
ఇన్నహూ-తగా. 25. ఖాల-రబ్బిష్-రహ్-లీ-సద్రీ. 26. వ-
యస్సిర్-లీ-అమ్రీ. 27. వహ్-లుల్-ఉఖ్-దతమ్-మిల్-
లిసానీ. 28. యఫ్-ఖహూ-ఖౌలీ. 29. వజ్-అల్‌లీ-వజీ-
రమ్-మిన్-అహ్‌లీ. 30. హారూన-అఖీ. 31. ఉష్-దుద్-
బిహీ-అజ్‌రీ. 32. వ-అష్-రిక్‌హు-ఫీ-అమ్రీ. 33. కై-
నుసబ్-బిహక-కసీరన్. 34. వ-నజ్-కురక-కసీరా. 35.
ఇన్నక-కున్త-బినా-బసీరా. 36. ఖాల-ఖద్-ఊతీత-సూలక-
యా-మూసా. 37. వలఖద్-మనన్నా-అలైక-మర్రతన్-
ఉఖ్రా. 38. ఇజ్-ఔహైనా-ఇలా-ఉమ్మిక-మా-యూహా.



وَاَنَا اخْتَرْتُكَ فَاسْتَمِعْ لِمَا يُوْحٰى ﴿١٣﴾ اِنَّنِيْٓ اَنَا اللّٰهُ لَآ اِلٰهَ اِلَّآ
اَنَا فَاعْبُدْنِيْ وَاَقِمِ الصَّلٰوةَ لِذِكْرِيْ ﴿١٤﴾ اِنَّ السَّاعَةَ اٰتِيَةٌ
اَكَادُ اُخْفِيْهَا لِتُجْزٰى كُلُّ نَفْسٍۢ بِمَا تَسْعٰى ﴿١٥﴾ فَلَا يَصُدَّنَّكَ عَنْهَا
مَنْ لَّا يُؤْمِنُ بِهَا وَاتَّبَعَ هَوٰىهُ فَتَرْدٰى ﴿١٦﴾ وَمَا تِلْكَ بِيَمِيْنِكَ يٰمُوْسٰى ﴿١٧﴾
قَالَ هِيَ عَصَايَ ۚ اَتَوَكَّؤُا عَلَيْهَا وَاَهُشُّ بِهَا عَلٰى غَنَمِيْ وَلِيَ فِيْهَا
مَاٰرِبُ اُخْرٰى ﴿١٨﴾ قَالَ اَلْقِهَا يٰمُوْسٰى ﴿١٩﴾ فَاَلْقٰىهَا فَاِذَا هِيَ حَيَّةٌ
تَسْعٰى ﴿٢٠﴾ قَالَ خُذْهَا وَلَا تَخَفْ ۫ سَنُعِيْدُهَا سِيْرَتَهَا الْاُوْلٰى ﴿٢١﴾
وَاضْمُمْ يَدَكَ اِلٰى جَنَاحِكَ تَخْرُجْ بَيْضَآءَ مِنْ غَيْرِ سُوْٓءٍ اٰيَةً
اُخْرٰى ﴿٢٢﴾ لِنُرِيَكَ مِنْ اٰيٰتِنَا الْكُبْرٰى ﴿٢٣﴾ اِذْهَبْ اِلٰى فِرْعَوْنَ اِنَّهٗ
طَغٰى ﴿٢٤﴾ قَالَ رَبِّ اشْرَحْ لِيْ صَدْرِيْ ﴿٢٥﴾ وَيَسِّرْ لِيْٓ اَمْرِيْ ﴿٢٦﴾ وَاحْلُلْ ع ١٠
عُقْدَةً مِّنْ لِّسَانِيْ ﴿٢٧﴾ يَفْقَهُوْا قَوْلِيْ ﴿٢٨﴾ وَاجْعَلْ لِّيْ وَزِيْرًا مِّنْ
اَهْلِيْ ﴿٢٩﴾ هٰرُوْنَ اَخِي ﴿٣٠﴾ اشْدُدْ بِهٖٓ اَزْرِيْ ﴿٣١﴾ وَاَشْرِكْهُ فِيْٓ اَمْرِيْ ﴿٣٢﴾
كَيْ نُسَبِّحَكَ كَثِيْرًا ﴿٣٣﴾ وَّنَذْكُرَكَ كَثِيْرًا ﴿٣٤﴾ اِنَّكَ كُنْتَ بِنَا
بَصِيْرًا ﴿٣٥﴾ قَالَ قَدْ اُوْتِيْتَ سُؤْلَكَ يٰمُوْسٰى ﴿٣٦﴾ وَلَقَدْ مَنَنَّا
عَلَيْكَ مَرَّةً اُخْرٰٓى ﴿٣٧﴾ اِذْ اَوْحَيْنَآ اِلٰٓى اُمِّكَ مَا يُوْحٰٓى ﴿٣٨﴾



13. నేను నిన్ను ఎన్నుకొంటిని. కావున పంపఁబడు సందేశము చెవి యొగ్గి వినుము. 14. "నేను దేవుఁడను. నేను తప్ప
వేఱు పూజ్యుఁడు లేఁడు. కావున నన్ను ఆరాధింపుము. నా జ్ఞాపకార్థము నమాజు స్థిరముగ సలుపుము. 15. నిశ్చయముగ
తీర్పు దినము రానున్నది. ప్రతి వాఁడును తాను చేసిన కర్మల ఫలితము పొందుటకు నేను దానిని మఱుఁగుచేయు
చున్నాను. 16. కావున దానిని విశ్వసింపక తన యాత్మసౌఖ్యముల వెంట పడినట్టివాఁడు నిన్ను దానినుండి మరలింపఁ
గూడదు. అటు పిమ్మట నీవు కూడ నశింతుము" అని దేవునిచే సంబోధింపఁబడెను. 17. "ఓ మూసా! నీ కుడిచేతిలో
నున్న దేమి?" అని దేవుఁడు పలికెను. 18. ఇది నా చేతికఱ్ఱ. దీనిని ఆనుకొందును. దీనితో చెట్ల ఆకులు నా మేఁకలకై
రాల్పుదును. నా యితర కార్యములు కూడఁ గలవు" అని మూసా పలికెను. 19. 20. "ఓ మూసా! దానిని (నేలపై)
పడవేయుము" అని దేవుఁడు సెలవియ్యఁగా అతఁడు దానిని పడవేసెను. అపుడు అది పరుగెత్తు పాముగ మాఱెను. 21.
దానిని పట్టుకొనుము. భయపడకుము. ఇపుడే మేము దానిని పూర్వస్థితిలోనికి మార్చివేయుదుము. 22. నీ చేతిని చంకలో
ఉంచి తీయుము. అది ఎట్టి లోపము లేకుండ ప్రకాశించుచు వచ్చును. ఇది రెండవ సూచన. 23. నీకు మా గొప్ప
సూచనలను చూపఁ గోరుచున్నారము. 24. నీవు ఫిరౌను వద్దకు పొమ్ము. వాఁడు చాల మితిమీఱి యున్నాఁడు" అని
దేవుఁడు పలికెను. 25. "ఓ నా ప్రభువా! నా హృదయమును విశాలమైనదిగఁ జేయుము. 26. మఱి నాపని సులువగునట్లు
చేయుము. 27. 28. ప్రజలు నామాట గ్రహించునట్లుగ నా నాలుకయందలి బంధమును విప్పివేయుము. 29. నా
కుటుంబములో నాకు సహాయునిగ నొకని నియమింపుము. 30. (అనఁగా) నా అన్న అగు హారూనును (నియమింపుము)
31. అతనిచే నన్ను బలపఱుపుము. 32. మఱియు నా పనియందు అతనిని చేర్పుము. 33. మేము నీ పవిత్రతను మిక్కిలి
కొనియాడుచు 34. నిన్ను అధికముగ ధ్యానించుచుందుము. 35. నిశ్చయముగ నీవు మమ్ము చూచుచునే యున్నావు"
అని మూసా విన్నవించెను. 36. ఓ మూసా! నీవు అడిగినది నీ కొసంగఁబడెను. 37. (పూర్వము) కూడ ఒకసారి నీకు మేలు
చేసియున్నాము. 38. అపుడు నీ తల్లి వద్దకు పంపవలసి యున్న సందేశము నిట్లు పంపితిమి.

39. అనిఖ్జే-జే-ఫీహి-ఫిత్-తాబూతి-ఫఖ్జే-జే-ఫీహి-ఫిల్-
యమ్మి-ఫల్-యుల్-ఖీహిల్-యమ్ము-బిస్సాహిలి-యా-
ఖుజ్-హు-తేదువ్వుల్-లీ-వ-తేదువ్వుల్-లహూ. వ-
అల్ఖైతు-తలైక-మహబ్బతమ్-మిన్నీ. వ-లి-తుస్-నతే-
తలా-ఐనీ. 40. ఇజ్-తమ్షీ-ఉఖ్-తుక-ఫ-తఖూలు-హల్-
అదుల్లుకుమ్-అలా-మన్-యక్-ఫులుహూ. ఫ-రజత్నాక-
ఇలా-ఉమ్మిక-కై-తఖర్ర-ఐనుహా-వలా-తహ్-జన. వ-
ఖతల్త-నఫ్-సన్-ఫ-నజ్-జైనాక-మినల్-గమ్మి-వ-
ఫతన్నాక-ఫుతూనా. ఫ-లబిస్త-సినీన-ఫీ-అహ్లి-మద్యన.
సుమ్మ-జీత-అలా-ఖదరిన్-యా-మూసా. 41. వస్-తనత్-
తుక-లి-నఫ్సీ. 42. ఇజ్-హబ్-అన్త-వ-అఖూక-బి-
ఆయాతీ-వలా-తనియా-ఫీ-జిక్రీ. 43. ఇజ్-హబా-ఇలా-
ఫిర్-ఔన-ఇన్న-హూ-తగా. 44. ఫ-ఖూలా-లహూ-ఖౌలల్-
లయ్యినల్-ల-అల్లహూ-యత-జక్కరు-ఔ-యఖ్షా. 45.
ఖాలా-రబ్బనా-ఇన్ననా-నఖాఫు-అన్-యఫ్-రుత-అలైనా-
ఔ-అన్-యత్గా. 46. ఖాల-లా-తఖాఫా-ఇన్ననీ-మఅ-
కుమా-అస్మఉ-వ-అరా. 47. ఫాత్-తియాహు-ఫ-ఖూలా-
ఇన్నా-రసూలా-రబ్బిక-ఫఅర్-సిల్-మఅనా-బనీ-ఇస్రా-
ఈల-వలా-తు-అజ్-జిబ్హుమ్. ఖద్-జీనాక-బి-
ఆయతిమ్-మిర్-రబ్బిక. వస్-సలాము-అలా-మనిత్-
తబఅల్-హుదా. 48. ఇన్నా-ఖద్-ఊహియ-ఇలైనా-
అన్నల్-అజాబ-అలా-మన్-కజ్జబ-వత-వల్లా. 49.
ఖాల-ఫమర్-రబ్బుకుమా-యా-మూసా. 50. ఖాల-రబ్బు-
నల్లజీ-అఅతా-కుల్ల-షైఇన్-ఖల్-ఖహూ-సుమ్మ-హదా. 51.
ఖాల-ఫమా-బాలుల్-ఖురూనిల్-ఊలా.

قال الم ١٦ ٣١٥ طٰهٰ ٢٠

اَنِ اقۡذِفِيۡهِ فِى التَّابُوۡتِ فَاقۡذِفِيۡهِ فِى الۡيَمِّ فَلۡيُلۡقِهِ الۡيَمُّ
بِالسَّاحِلِ يَاۡخُذۡهُ عَدُوٌّ لِّىۡ وَعَدُوٌّ لَّهٗ ؕ وَاَلۡقَيۡتُ عَلَيۡكَ مَحَبَّةً
مِّنِّىۡ ۚ وَلِتُصۡنَعَ عَلٰى عَيۡنِىۡ ۝٣٩ اِذۡ تَمۡشِىۡۤ اُخۡتُكَ فَتَقُوۡلُ هَلۡ
اَدُلُّكُمۡ عَلٰى مَنۡ يَّكۡفُلُهٗ ؕ فَرَجَعۡنٰكَ اِلٰٓى اُمِّكَ كَىۡ تَقَرَّ عَيۡنُهَا
وَلَا تَحۡزَنَ ؕ وَقَتَلۡتَ نَفۡسًا فَنَجَّيۡنٰكَ مِنَ الۡغَمِّ وَفَتَنّٰكَ
فُتُوۡنًا ۚ فَلَبِثۡتَ سِنِيۡنَ فِىۡۤ اَهۡلِ مَدۡيَنَ ۙ ثُمَّ جِئۡتَ عَلٰى قَدَرٍ
يّٰمُوۡسٰى ۝٤٠ وَاصۡطَنَعۡتُكَ لِنَفۡسِىۡ ۝٤١ اِذۡهَبۡ اَنۡتَ وَاَخُوۡكَ بِاٰيٰتِىۡ
وَلَا تَنِيَا فِىۡ ذِكۡرِىۡ ۝٤٢ اِذۡهَبَاۤ اِلٰى فِرۡعَوۡنَ اِنَّهٗ طَغٰى ۝٤٣ فَقُوۡلَا لَهٗ
قَوۡلًا لَّيِّنًا لَّعَلَّهٗ يَتَذَكَّرُ اَوۡ يَخۡشٰى ۝٤٤ قَالَا رَبَّنَاۤ اِنَّنَا نَخَافُ اَنۡ
يَّفۡرُطَ عَلَيۡنَاۤ اَوۡ اَنۡ يَّطۡغٰى ۝٤٥ قَالَ لَا تَخَافَاۤ اِنَّنِىۡ مَعَكُمَاۤ اَسۡمَعُ
وَاَرٰى ۝٤٦ فَاۡتِيٰهُ فَقُوۡلَاۤ اِنَّا رَسُوۡلَا رَبِّكَ فَاَرۡسِلۡ مَعَنَا بَنِىۡۤ
اِسۡرَآءِيۡلَ ۙ وَلَا تُعَذِّبۡهُمۡ ؕ قَدۡ جِئۡنٰكَ بِاٰيَةٍ مِّنۡ رَّبِّكَ ؕ وَالسَّلٰمُ
عَلٰى مَنِ اتَّبَعَ الۡهُدٰى ۝٤٧ اِنَّا قَدۡ اُوۡحِىَ اِلَيۡنَاۤ اَنَّ الۡعَذَابَ عَلٰى مَنۡ
كَذَّبَ وَتَوَلّٰى ۝٤٨ قَالَ فَمَنۡ رَّبُّكُمَا يٰمُوۡسٰى ۝٤٩ قَالَ رَبُّنَا الَّذِىۡۤ اَعۡطٰى
كُلَّ شَىۡءٍ خَلۡقَهٗ ثُمَّ هَدٰى ۝٥٠ قَالَ فَمَا بَالُ الۡقُرُوۡنِ الۡاُوۡلٰى ۝٥١

منزل ٤

39. మూసాను పెట్టెలో నుంచుము. ఆ పిదప అతనిని నదిలో పడవేయుము. ఆ నది యాతనిని ఒడ్డుపైకి వేయును. నాకును అతనికిని శత్రువు అయిన వాఁడు అతని నెత్తికొనును. నేను నా యొద్దనుండి నీ విషయమున ప్రేమ గలుగునట్లు చేసితిని. నా యెదుట నీవు పోషింపఁబడవలెని కోరితిని. 40. అపుడు నీ అక్క నడచి పోవుచు "అతని పోషించునట్టి వారిని నేను చూపుదునా" అని పలుకసాగెను. ఆ పిదప నీ తల్లి కన్నులు చల్లపడుటకును, ఆమె దుఃఖపడ కుండుటకును తిరిగి నీ తల్లి యొద్దకు నిన్ను చేర్చితిమి. నీవు ఒకనిని చంపితివి. ఆ పిదప ఆ చింతను తొలఁగించి నిన్ను రక్షించితిమి. నిన్ను కొంత పరీక్షింతిమి. ఆ పిదప పెక్కు సంవత్సరములు మద్యను వారిలో నుంటివి. ఆ పిదప ఓ మూసా! నీవు విధి వశమున వచ్చితివి. 41. నా కొఱకు నిన్ను ఎన్నుకొంటిని. 42. నీవును నీ అన్నయు నా సూచనలను తీసికొనిపొండు. నన్ను ధ్యానించుటలో అశ్రద్ధ వహింపకుఁడు. 43. ఫిరౌను వద్దకు పొండు. వాఁడు మితిమీఱి యున్నాఁడు. 44. కావున వానితో మృదువైన పలుకులు పలుకుఁడు. వాఁడు బోధ స్వీకరించునేమో! లేదా భయపడునేమో! 45. "ఓ మా ప్రభువా! అతఁడు మాపై దౌర్జన్యము చేయునేమో! లేదా మితిమీఱి పోవునేమో! అని మాకు భయము గలదు" అని వారిద్దఱు విన్నవించిరి. 46. "మీరు భయపడవలదు. నేను మీతో నున్నాఁడను. వినుచు చూచుచున్నాను. 47.కావున మీరిద్దఱు ఆతని వద్దకు పొండు. మేము నీ ప్రభువుచే పంపఁబడిన వారలము. కావున ఇస్రాయీలియులను మా వెంట పంపి వేయుము. వారిని బాధింపకుము. నీ ప్రభువు నుండి సూచనను తీసికొని నీ యొద్దకు వచ్చి యున్నాము. ఎవఁడు సన్మార్గము ననుసరించునో వానికి రక్షణ యున్నది. 48. ఎవఁడు తిరస్కరించి ముఖము త్రిప్పికొని పోవునో వానికి శిక్షయున్నది. అని మాకు దైవసందేశము వచ్చినది అని పలుకుఁడు" అని దేవుఁడు పలికెను. 49. "ఓ మూసా! మీయిద్దఱి ప్రభువు ఎవఁడు" అని ఆతఁడు పలికెను. 50. "ప్రతివస్తువునకును దాని రూపమునిచ్చి మార్గము చూపినట్టి యాతఁడు మా ప్రభువు" అని మూసా పలికెను. 51. "పూర్వము గడచిపోయిన వారి విషయమేమి" అని అతఁడు పలికెను.

52. ఖాల-ఇల్ముహా-ఇన్ద-రబ్బీ-ఫీ-కితాబిన్-లా-యజిల్లు-
రబ్బీ-వలా-యన్సా. 53. అల్లజీ-జతల-లకుముల్-అర్జ-
మహ్-దన్-వ-సలక-లకుమ్-ఫీహా-సుబులన్-వ-అన్-
జల-మినస్-సమాఇ-మాఅన్-ఫ-అఖ్-రజ్నా-బిహీ-అజ్-
వాజమ్-మిన్-నబా-తిన్-షత్తా. 54. కులూ-వర్-ఔ-అన్-
ఆమ-కుమ్. ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-ఉలిన్-
నుహా. 55. మిన్హా-ఖలఖ్నా-కుమ్-వ-ఫీహా-నుఈదు-
కుమ్-వ-మిన్హా-నుఖ్-రిజు-కుమ్-తార-తన్-ఉఖ్రా. 56.
వల-ఖద్-అరైనాహు-ఆయాతినా-కుల్లహా-ఫ-కజ్-జబ-వ-
అబా. 57. ఖాల-అ-జీతనా-లి-తుఖ్-రిజ-నా-మిన్-.
అర్జినా-బి-సిహ్-రిక-యా-మూసా. 58. ఫల-నాతి-
యన్నక-బి-సిహ్రిమ్-మిస్-లిహీ-ఫజ్-అల్-బైననా-వ-
బైనక-మౌ-ఇదల్లా-నుఖ్-లిఫుహూ-నహ్-ను-వలా-
అన్త-మకానన్-సువా. 59. ఖాల-మౌ-ఇదు-కుమ్-యౌ-
ముజ్-జీనతి-వ-అన్-యుహ్-ష-రన్నాసు-జుహా. 60.
ఫత-వల్లా-ఫిర్ఔను-ఫ-జమ-అ-కైదహూ-సుమ్మ-అతా. 61.
ఖాల-లహుమ్-మూసా-వై-లకుమ్-లా-తఫ్-తరూ-
అలల్లాహి-కజ్-బన్-ఫ-యుస్-హితకుమ్-బి-అజాబిన్-వ-
ఖద్-ఖాబ-మనిఫ్-తరా. 62. ఫ-తనా- జఊ-అమ్-
రహుమ్-బై-నహుమ్-వ-అసర్రున్-నజ్వా. 63. ఖాలూ-ఇన్-
హాజాని-ల-సాహిరాని-యురీ-దాని-అన్-యుఖ్-రిజాకుమ్-
మిన్-అర్-జికుమ్-బి-సిహ్-రిహిమా-వ-యజ్హబా-బి-
తరీ-ఖతి-కుముల్-ముస్లా. 64. ఫఅజ్-మిఊ-కై-
దకుమ్-సు-మ్మా'తూ-సఫ్ఫా. వ-ఖద్-అఫ్-ల-హల్-
యౌమ-మనిస్-తఅ్లా. 65. ఖాలూ-యా-మూసా-ఇమ్మా-
అన్-తుల్-ఖియ-వ-ఇమ్మా-అన్-నకూన-అవ్వల-మన్-
అల్ఖా.

قال الم ١٦ ٣١٦ طٰهٰ ٢٠

قَالَ عِلْمُهَا عِنْدَ رَبِّيْ فِيْ كِتٰبٍ ۚ لَا يَضِلُّ رَبِّيْ وَلَا يَنْسَى ﴿٥٢﴾
الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَرْضَ مَهْدًا وَّسَلَكَ لَكُمْ فِيْهَا سُبُلًا وَّ
اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً ؕ فَاَخْرَجْنَا بِهٖۤ اَزْوَاجًا مِّنْ نَّبَاتٍ شَتّٰى ﴿٥٣﴾
كُلُوْا وَارْعَوْا اَنْعَامَكُمْ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِي النُّهٰى ﴿٥٤﴾ مِنْهَا
خَلَقْنٰكُمْ وَفِيْهَا نُعِيْدُكُمْ وَمِنْهَا نُخْرِجُكُمْ تَارَةً اُخْرٰى ﴿٥٥﴾ وَلَقَدْ اَرَيْنٰهُ
اٰيٰتِنَا كُلَّهَا فَكَذَّبَ وَاَبٰى ﴿٥٦﴾ قَالَ اَجِئْتَنَا لِتُخْرِجَنَا مِنْ اَرْضِنَا
بِسِحْرِكَ يٰمُوْسٰى ﴿٥٧﴾ فَلَنَاْتِيَنَّكَ بِسِحْرٍ مِّثْلِهٖ فَاجْعَلْ بَيْنَنَا وَبَيْنَكَ
مَوْعِدًا لَّا نُخْلِفُهٗ نَحْنُ وَلَاۤ اَنْتَ مَكَانًا سُوًى ﴿٥٨﴾ قَالَ مَوْعِدُكُمْ
يَوْمُ الزِّيْنَةِ وَاَنْ يُّحْشَرَ النَّاسُ ضُحًى ﴿٥٩﴾ فَتَوَلّٰى فِرْعَوْنُ فَجَمَعَ
كَيْدَهٗ ثُمَّ اَتٰى ﴿٦٠﴾ قَالَ لَهُمْ مُّوْسٰى وَيْلَكُمْ لَا تَفْتَرُوْا عَلَى اللّٰهِ كَذِبًا
فَيُسْحِتَكُمْ بِعَذَابٍ ۚ وَقَدْ خَابَ مَنِ افْتَرٰى ﴿٦١﴾ فَتَنَازَعُوْۤا اَمْرَهُمْ
بَيْنَهُمْ وَاَسَرُّوا النَّجْوٰى ﴿٦٢﴾ قَالُوْۤا اِنْ هٰذٰنِ لَسٰحِرٰنِ يُرِيْدٰنِ اَنْ
يُّخْرِجٰكُمْ مِّنْ اَرْضِكُمْ بِسِحْرِهِمَا وَيَذْهَبَا بِطَرِيْقَتِكُمُ الْمُثْلٰى ﴿٦٣﴾
فَاَجْمِعُوْا كَيْدَكُمْ ثُمَّ ائْتُوْا صَفًّا ۚ وَقَدْ اَفْلَحَ الْيَوْمَ مَنِ اسْتَعْلٰى ﴿٦٤﴾
قَالُوْا يٰمُوْسٰۤى اِمَّاۤ اَنْ تُلْقِيَ وَاِمَّاۤ اَنْ نَّكُوْنَ اَوَّلَ مَنْ اَلْقٰى ﴿٦٥﴾

منزل ٤

52. "వారి విషయము నా ప్రభువు వద్ద వ్రాయఁబడి యున్నది. నా ప్రభువు పొరపాటు పడఁడు. మఱచిపోఁడు.
53. అతఁడే మీ కొఱకు భూమిని పఱపుఁగ జేసెను. అందు మీ కొఱకు బాటలను ఏర్పఱచెను. ఆకాశము నుండి
నీరు కురియించెను. ఆ పిదప దానిచే అనేక విధములగు పచ్చికలను పుట్టించితిమి. 54. మీరు తినుఁడు. మఱియు
మీ పశువుల మేపుఁడు. నిశ్చయముగా నిందు బుద్ధిమంతులకు సూచనలున్నవి. 55. ఆ భూమి నుండియే మిమ్ము
సృజించితిమి. మరల మిమ్ము దాని యందే చేర్పుదుము. రెండవసారి దానినుండియే మిమ్ము లేపుదుము" అని
మూసా పలికెను. 56. మేము ఫిరౌనునకు మా సూచనలన్నియు చూపితిమి. అపుడు కూడ అతఁడు నమ్మక
తిరస్కరించెను. 57. "ఓ మూసా! నీవు నీ జాల విద్యాబలముచే మా దేశము నుండి మమ్ము వెడలఁగొట్టుటకు మా
వద్దకు వచ్చితివా! 58. కావున మేము కూడ దానివంటి జాలవిద్యను నీకు పోటిగ తీసికొని వత్తుము. కావున ఒక
చదరపు మైదానములో (చేరుటకు) నీకును మాకును ఒక దినము నియమింపుము. దానిని మేమును నీవును తప్పి
పోఁగూడదు" అని ఫిరౌను పలికెను. 59. "ఉత్సవ దినమందు మీ వాగ్దానకాలమున్నది. ప్రొద్దెక్కినపుడు అందఱు
జనులు కూడవలెను" అని మూసా పలికెను. 60. ఆ పిదప ఫిరౌను వెళ్ళిపోయి తన కుట్రకు సామానులను సేకరించికొని
వచ్చెను. 61. మూసా "ఆ మంత్రగాండ్రతో మీకు వినాశము గలుగుఁగాక! దేవునిపై అసత్యములు కల్పింపకుఁడు.
దేవుఁడు ఏదైన ఆపద పంపి మిమ్ము నశింపజేయును. ఎవఁడు అసత్యములు కల్పించునో వాఁడు నిష్ఫలుఁడగును'
అని పలికెను. 62. ఆ పిదప వారు తమ అభిప్రాయములలో పరస్పరము భేదమొందసాగిరి. మఱియు వారు
రహస్యముగ మాటలాడిరి. 63. "నిశ్చయముగ వీరిద్దఱు మంత్రగాండ్రు. తమ జాలవిద్యా బలముచే మీ దేశమునుండి
మిమ్ము వెడలఁగొట్టి మీ మంచి మతమును రద్దుచేయవలెనని కోరుచున్నారు. 64. కావున మీ తంత్రములను
పన్నుఁడు. ఆ పిదప మీరు పంక్తులుగజేరి రండు. ఎవఁడు ఈ దినమున గెలిచెనో వాఁడే జయము పొందినవాఁడు"
అని వారు పలకిరి. 65. (ఆ పిదప) వారు "ఓ మూసా! నీవు కఱ్ఱను పడవేయుదువా! లేదా మేము ముందుగా
పడవేయు వారలము అగుదుమా" అని పలికిరి.

66. ఖాల-బల్-అల్-ఖూ-ఫ-ఇజా-హిబా-లుహుమ్-వ-ఇసియ్యు-హుమ్-యు-ఖయ్యలు-ఇలైహి-మిన్-సిహ్-రిహిమ్-అన్నహా-తస్అ. 67. ఫ-ఔజస-ఫీ-నప్-సిహీ-ఖీ-ఫతమ్-మూసా. 68. ఖుల్నా-లా-తఖఫ్-ఇన్నక-అన్తల్-అఅలా. 69. వ-అల్ఖి-మా-ఫీ-యమీనిక-తల్-ఖఫ్-మా-సనఉ. ఇన్నమా-సనఉ-కైదు-సాహిరిన్. వలా-యుఫ్-లిహుస్-సాహిరు-హైసు-అతా. 70. ఫ-ఉల్-ఖియస్-సహరతు-సుజ్జ-దన్-ఖాలూ-ఆమన్నా-బి-రబ్బి-హారూన-వ-మూసా. 71. ఖాల-ఆమన్-తుమ్-లహూ-ఖబ్ల-అన్-ఆజన-లకుమ్-. ఇన్నహూ-ల-కబీరు-కుముల్-లజీ-అల్లమ-కుముస్-సిహ్ర-ఫల-ఉ-ఖత్తి-అన్న-ఐదియ-కుమ్-వ-అర్-జులకుమ్-మిన్-ఖిలా-ఫిన్-వల-ఉసల్లి-బన్నకుమ్-ఫీ-జుజూ-ఇన్-నఖ్లి-వల-తఅ-ల-మున్న-అయ్యునా-అషద్దు-అజాబన్-వ-అబ్-ఖా. 72. ఖాలూ-లన్-నూసిరక-అలా-మా-జాఅనా-మినల్-బయ్యినాతి-వల్లజీ-ఫత-రనా-ఫఖ్జి-మా-అన్త-ఖాజిన్. ఇన్నమా-తఖ్జీ-హాజిహిల్-హయా-తద్-దున్యా. 73. ఇన్నా-ఆమన్నా-బి-రబ్బినా-లి-యగ్-ఫిర-లనా-ఖతా-యానా-వమా-అక్-రహ్-తనా-అలైహి-మినస్-సిహ్రి. వల్లాహు-ఖైరున్-వ-అబ్-ఖా. 74. ఇన్నహూ-మన్-యాతి-రబ్బహూ-ముజ్-రిమన్-ఫ-ఇన్న-లహూ-జహన్నమ. లా-యమూ-తు-ఫీహా-వలా-యహ్-యా. 75. వమన్-యాతిహీ-మూమినన్-ఖద్-అమి-లస్-సాలిహాతి-ఫ-ఉలాఇక-లహు-ముద్-దర-జాతుల్-ఉలా. 76. జన్నాతు-అద్నిన్-తజ్రీ-మిన్-తహ్తిహల్-అన్హారు-ఖాలి-దీన-ఫీహా-వ-జాలిక-జజావు-మన్-తజక్కా.

قال الم ١٦ — ٣١٧ — طه ٢٠

قَالَ بَلْ أَلْقُوا فَإِذَا حِبَالُهُمْ وَعِصِيُّهُمْ يُخَيَّلُ إِلَيْهِ مِن سِحْرِهِمْ
أَنَّهَا تَسْعَىٰ ﴿٦٦﴾ فَأَوْجَسَ فِي نَفْسِهِ خِيفَةً مُّوسَىٰ ﴿٦٧﴾ قُلْنَا لَا تَخَفْ
إِنَّكَ أَنتَ الْأَعْلَىٰ ﴿٦٨﴾ وَأَلْقِ مَا فِي يَمِينِكَ تَلْقَفْ مَا صَنَعُوا إِنَّمَا
صَنَعُوا كَيْدُ سَاحِرٍ وَلَا يُفْلِحُ السَّاحِرُ حَيْثُ أَتَىٰ ﴿٦٩﴾ فَأُلْقِيَ السَّحَرَةُ
سُجَّدًا قَالُوا آمَنَّا بِرَبِّ هَارُونَ وَمُوسَىٰ ﴿٧٠﴾ قَالَ آمَنتُمْ لَهُ قَبْلَ
أَنْ آذَنَ لَكُمْ إِنَّهُ لَكَبِيرُكُمُ الَّذِي عَلَّمَكُمُ السِّحْرَ فَلَأُقَطِّعَنَّ
أَيْدِيَكُمْ وَأَرْجُلَكُم مِّنْ خِلَافٍ وَلَأُصَلِّبَنَّكُمْ فِي جُذُوعِ النَّخْلِ
وَلَتَعْلَمُنَّ أَيُّنَا أَشَدُّ عَذَابًا وَأَبْقَىٰ ﴿٧١﴾ قَالُوا لَن نُّؤْثِرَكَ عَلَىٰ مَا
جَاءَنَا مِنَ الْبَيِّنَاتِ وَالَّذِي فَطَرَنَا فَاقْضِ مَا أَنتَ قَاضٍ
إِنَّمَا تَقْضِي هَٰذِهِ الْحَيَاةَ الدُّنْيَا ﴿٧٢﴾ إِنَّا آمَنَّا بِرَبِّنَا لِيَغْفِرَ لَنَا
خَطَايَانَا وَمَا أَكْرَهْتَنَا عَلَيْهِ مِنَ السِّحْرِ وَاللَّهُ خَيْرٌ وَأَبْقَىٰ ﴿٧٣﴾
إِنَّهُ مَن يَأْتِ رَبَّهُ مُجْرِمًا فَإِنَّ لَهُ جَهَنَّمَ لَا يَمُوتُ فِيهَا وَ
لَا يَحْيَىٰ ﴿٧٤﴾ وَمَن يَأْتِهِ مُؤْمِنًا قَدْ عَمِلَ الصَّالِحَاتِ فَأُولَٰئِكَ
لَهُمُ الدَّرَجَاتُ الْعُلَىٰ ﴿٧٥﴾ جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِن تَحْتِهَا
الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا وَذَٰلِكَ جَزَاءُ مَن تَزَكَّىٰ ﴿٧٦﴾

منزل ٤

66. (అపుడు) "లేదు మీరే పడవేయుఁడు" అని మూసా పలికెను. అపుడు వారి త్రాళ్లు కఱ్ఱలు వారి జాలవిద్యా బలముచే పరుగెత్తుచున్నట్లు మూసాకు చూపట్టెను. 67, కావున మూసాకు మనస్సులో కొంత భయము గలిగెను. 68. "నీవు భయపడకుము. తప్పక నీవే గెలిచెదవు. 69. నీ కుడిచేతిలో నున్నది పడవేయుము. వారు కల్పించిన దానిని అది మ్రింగి వేయును. వారు కల్పించినది మంత్రగాని తంత్రము మాత్రమే. మంత్రగాఁడు ఎచ్చటకు పోయినను జయము పొందఁడు" అని మేము పలికితిమి. 70. ఆ పిదప మంత్రగాండ్రు సాష్టాంగపడి "మేము హారూను మూసాప్రభువులను విశ్వసించితిమి" అని పలికిరి. 71. (అపుడు) ఫిరౌను "నేను సెలవియ్యక ముందే మీరు అతనిని విశ్వసించితిరా! అతఁడు మీకు జాలవిద్య నేర్పినట్టి మీ పెద్ద. కావున ఇపుడు మీకొక ప్రక్కచేతులును మఱొక ప్రక్క కాళ్లను నఱికింతును. ఖర్జూరపు చెట్లకు మిమ్ము వ్రేలాడ కట్టింతును. మనలో ఎవ్వరి శిక్ష చాల కఠినమైనదో చిరకాలముండునదియో మీరు తెలిసికొనఁగలరు" అని పలికెను. 72. (అపుడు) వారు "మా యొద్దకు వచ్చిన స్పష్టమైన సూచనలను, మమ్ము సృష్టించినట్టి ప్రభువును వదలి నిన్ను స్వీకరింపము. కావున నీవు చేయఁదలఁచినది చేసి వేయుము. నీవేమి చేసినను ఇహలోక జీవితములో చేయఁగలవు. 73. మా ప్రభువు మా తప్పిదములను, నీవు బలవంతముతో మాచే చేయించిన జాలవిద్య (పాపము)ను క్షమించుటకై మా ప్రభువును విశ్వసించితిమి. దేవుఁడు చాల శ్రేష్ఠుఁడు. శాశ్వతముగ నుండువాఁడు. 74. ఎవఁడు పాపియై తన ప్రభువు నొద్దకు వచ్చునో వానికి నరకమున్నది. అందువాఁడు చావఁడు. మఱియు బ్రతుకఁడు. 75. ఎవరు తమ ప్రభువు నొద్దకు విశ్వాసులుగ సత్కార్యములు చేసివత్తురో వారికి గొప్ప పదవులున్నవి. 76. వారికి చిరకాలముండు స్వర్గవనము లున్నవి. అందుకాలువలు ప్రవహించును. అందువారు చిరకాల ముందురు. ఎవడు పవిత్రుడగునో వానికి ఈ ఫలితమున్నది అని పలికిరి.

77. వల-ఖద్-ఔ-హైనా-ఇలా-మూసా-అన్-అస్‌రి-బి-ఇబాదీ. ఫజ్-రిబ్-లహుమ్-తరీఖన్-ఫిల్-బహ్‌రి-యబ-సల్-లా-తఖాఫు-దరకన్-వలా-తఖ్‌షా. 78. ఫ-అత్-బఅ-హుమ్-ఫిర్‌ఔను-బి-జునూ-దిహీ-ఫ-గషియ-హుమ్-మినల్-యమ్మి-మా-గషియ-హుమ్. 79. వ-అజల్ల-ఫిర్-ఔను-ఖౌమ-హూ-వమా-హదా. 80. యాబనీ-ఇస్రా-ఈల-ఖద్-అన్-జైనా-కుమ్-మిన్-అదువ్వి-కుమ్-వ-వా-అద్నాకుమ్-జాని-బత్-తూరిల్-ఐమన-వ-నజ్-జల్నా-అలై-కుముల్-మన్న-వస్-సల్వా. 81. కులూ-మిన్-తయ్యి-బాతి-మా-రజఖ్నా-కుమ్-వలా-తత్‌గౌ-ఫీహి-ఫ-యహిల్ల-అలై-కుమ్-గజబీ-వ-మన్-యహ్-లిల్-అలైహి-గజబీ-ఫ-ఖద్-హవా. 82. వ-ఇన్నీ-ల-గఫ్ఫా-రుల్-లి-మన్-తాబ-వ-ఆమన-వ-అమిల-సాలిహన్-సుమ్మహ్-తదా. 83. వమా-అఅ్-జలక-అన్-ఖౌమిక-యా-మూసా. 84. ఖాల-హుమ్-ఉలాఇ-అలా-అసరీ-వ-అజిల్తు-ఇలైక-రబ్బి-లి-తర్‌జా. 85. ఖాల-ఫ-ఇన్నా-ఖద్-ఫతన్నా-ఖౌమక మిమ్-బఅ్-దిక-వ-అజల్ల-హుముస్-సామిరియ్యు. 86. ఫ-రజఅ-మూసా-ఇలా-ఖౌ-మిహీ-గజ్‌బాన-అసిఫా. ఖాల-యా-ఖౌమి-అలమ్-యయిద్-కుమ్-రబ్బు-కుమ్ వఅదన్-హసనన్-అఫతాల-అలైకుముల్-అహ్‌దు-అమ్-అరత్తుమ్-అన్-యహిల్ల-అలైకుమ్-గజబుమ్-మిర్రబ్బికుమ్-ఫ-అఖ్-లఫ్-తుమ్-మౌఇదీ.



وَلَقَدْ اَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى ۙ اَنْ اَسْرِ بِعِبَادِيْ فَاضْرِبْ
لَهُمْ طَرِيْقًا فِي الْبَحْرِ يَبَسًا ۙ لَّا تَخٰفُ دَرَكًا وَّلَا تَخْشٰى ﴿٧٧﴾
فَاَتْبَعَهُمْ فِرْعَوْنُ بِجُنُوْدِهٖ فَغَشِيَهُمْ مِّنَ الْيَمِّ مَا غَشِيَهُمْ ﴿٧٨﴾ؕ
وَاَضَلَّ فِرْعَوْنُ قَوْمَهٗ وَمَا هَدٰى ﴿٧٩﴾ يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ قَدْ
اَنْجَيْنٰكُمْ مِّنْ عَدُوِّكُمْ وَوٰعَدْنٰكُمْ جَانِبَ الطُّوْرِ الْاَيْمَنَ
وَنَزَّلْنَا عَلَيْكُمُ الْمَنَّ وَالسَّلْوٰى ﴿٨٠﴾ كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا
رَزَقْنٰكُمْ وَلَا تَطْغَوْا فِيْهِ فَيَحِلَّ عَلَيْكُمْ غَضَبِيْ ۚ وَمَنْ
يَّحْلِلْ عَلَيْهِ غَضَبِيْ فَقَدْ هَوٰى ﴿٨١﴾ وَاِنِّيْ لَغَفَّارٌ لِّمَنْ
تَابَ وَاٰمَنَ وَعَمِلَ صَالِحًا ثُمَّ اهْتَدٰى ﴿٨٢﴾ وَمَآ اَعْجَلَكَ
عَنْ قَوْمِكَ يٰمُوْسٰى ﴿٨٣﴾ قَالَ هُمْ اُولَآءِ عَلٰٓى اَثَرِيْ وَ
عَجِلْتُ اِلَيْكَ رَبِّ لِتَرْضٰى ﴿٨٤﴾ قَالَ فَاِنَّا قَدْ فَتَنَّا
قَوْمَكَ مِنْ بَعْدِكَ وَاَضَلَّهُمُ السَّامِرِيُّ ﴿٨٥﴾ فَرَجَعَ
مُوْسٰٓى اِلٰى قَوْمِهٖ غَضْبَانَ اَسِفًا ۚ قَالَ يٰقَوْمِ اَلَمْ يَعِدْكُمْ
رَبُّكُمْ وَعْدًا حَسَنًا ۬ اَفَطَالَ عَلَيْكُمُ الْعَهْدُ اَمْ اَرَدْتُّمْ اَنْ
يَّحِلَّ عَلَيْكُمْ غَضَبٌ مِّنْ رَّبِّكُمْ فَاَخْلَفْتُمْ مَّوْعِدِيْ ﴿٨٦﴾



77. “నా దాసులను రాత్రివేళ తీసికొని పొమ్ము. ఆ పిదప వారికై సముద్రములోపొడిమార్గము నేర్పఱచుము. పట్టు వడుదువు అని భీతి చెందకుము. మునుఁగుదువు అని భయపడకుము” అని మేము మూసాకు సందేశము పంపితిమి. 78. ఆ పిదప ఫిరౌను తన సేనలతో వారిని వెంబడించిపోఁగా సముద్రము ఎట్లు వారిని క్రమ్ముకొనవలసి యుండెనో అట్లు క్రమ్ముకొనెను. 79. ఫిరౌను తన జనులను తప్పుత్రోవకు తీసికొని పోయెను. వారికి మంచిమార్గము చూపలేదు. 80. ఓ ఇస్రాయిలు సంతతివారలార! మీ శత్రువునుండి మిమ్ము మేము రక్షించితిమి. తూరు కొండ కుడిప్రక్కకు రావలెనని మీకు వాగ్దానము చేసితిమి. మన్నసల్వాలను మీపై దింపితిమి. 81. మీకొసంగిన మంచిపదార్థములను తినుఁడు. అందుమితిమీఱి పోకుఁడు. అపుడు మీపై నాకు కోపము గలుగును. ఎవనిపై నాకు కోపము గలుగునో వాఁడు తుదముట్టనశించును. 82. ఎవరు క్షమాపణ వేఁడి విశ్వసించి సత్కార్యములు చేసి సన్మార్గమందు స్థిరముగ నుండిరో వారిని నేను మిక్కిలి క్షమించువాఁడను (అని వారితో చెప్పితిమి). 83. “ఓ మూసా! నీవు నీ జనులకంటె ముందు శీఘ్రముగ వచ్చుటకు కారణమేమి?” అని దేవుఁడు అడిగెను. 84. “ఇదిగో వారు నా వెనుక వచ్చుచున్నారు. ఓ నా ప్రభువా! నీవు సంతసింతువు అని నేను నీ వద్దకు ముందుగా శీఘ్రముగ వచ్చితిని. 85. “నీవు వచ్చిన పిమ్మట నీ జనులను పరీక్షించితిమి. సామిరీ అనువాఁడు వారిని తప్పు త్రోవలో పడవేసెను” అని దేవుఁడు పలికెను. 86. ఆ పిదప మూసా కోపముతో విచారపడుచు తన జనుల వద్దకు తిరిగి వచ్చి “ఓ జనులార! ఏమి మీ ప్రభువు మీకు మంచి వాగ్దానము చేసియుండలేదా! ఏమి గడువు మీకు చాల దీర్ఘమాయెనా! లేదా మీ ప్రభువు యొక్క కోపము మీపైఁగలుగవలెనని కోరితిరా! అందుకేనా మీరు నాకు చేసిన వాగ్దానమునకు వ్యతిరేకముగ చేసితిరి” అని పలికెను.

87. ఖాలూ-మా-అఖ్-లఫ్నా-మౌఇ-దక-బి-మల్‌కినా-
వలా-కిన్నా-హు-మ్మిల్నా-ఔజా-రమ్-మిన్-జీనతిల్-
ఖౌమి-ఫ-ఖజెఫ్నాహా-ఫ-కజాలిక-అల్-ఖస్-సామి-రియ్యు.
88. ఫ-అఖ్-రజ-లహుమ్-ఇజ్-లన్-జసదల్-లహూ-
ఖువారున్-ఫ-ఖాలూ-హాజా-ఇలా-హుకుమ్-వ-ఇలాహు-
మూసా-ఫ-నసియ. 89. అఫ-లా-యరౌన-అల్లా-
యర్‌జిఉ-ఇలైహిమ్-ఖౌలన్-వలా-యమ్-లికు-లహుమ్-
జర్రన్-వలా-నఫ్‌ఆ. 90. వల-ఖద్-ఖాల-లహుమ్-
హారూను-మిన్-ఖబ్లు-యా-ఖౌమి-ఇన్నమా-ఫుతిన్-తుమ్-
బిహీ-వ-ఇన్న-రబ్బకు-ముర్-రహ్-మాను-ఫత్-తబి-ఊనీ-
వ-అతీఊ-అమ్రీ. 91. ఖాలూ-లన్-నబ్-రహ-అలైహి-
ఆకి-ఫీన-హత్తా-యర్-జిఅ-ఇలైనా-మూసా. 92. ఖాల-
యా-హారూను-మా-మన-అక-ఇజ్-రఐత-హుమ్-జల్లూ.
93. అల్లా-తత్-తబి-అని. అఫ-అసైత-అమ్రీ. 94. ఖాల-
యబ్నా-ఉమ్మ-లా-తాఖుజ్-బి-లిహ్-యతీ-వలా-బి-రాసీ-
ఇన్నీ-ఖషీతు-అన్-తఖూల-ఫర్రఖ్-త-బైన-బనీ-ఇస్రా-
ఈల-వలమ్-తర్-ఖుబ్-ఖౌలీ. 95. ఖాల-ఫమా-ఖత్-బుక-
యా-సామిరియ్యు. 96. ఖాల-బసుర్తు-బిమా-లమ్-యబ్-
సురూ-బిహీ-ఫ-ఖబజ్‌తు-ఖబ్-జతమ్-మిన్-అసరిర్-
రసూలి-ఫన-బజ్-తుహా-వ-కజాలిక-సవ్వలత్-లీ-నఫ్‌సీ.
97. ఖాల-ఫజ్-హబ్-ఫ-ఇన్న-లక-ఫిల్-హయాతి-అన్-
తఖూల-లా-మిసాస-వ-ఇన్న-లక-మౌఇ-దల్-లన్-తుఖ్-
లఫహూ-వన్-జుర్-ఇలా-ఇలా-హికల్-లజీ-జల్త-అలైహి-
ఆకి-ఫన్. ల-నుహ-ర్రిఖన్న-హూ-సుమ్మ-లనన్-సి-
ఫన్నహూ-ఫిల్-యమ్మి-నస్‌ఫా.



قالوا ما اخلفنا موعدك بملكنا ولكنا حملنا اوزارا من زينة
القوم فقذفنها فكذلك القى السامري ﴿٨٧﴾ فاخرج لهم عجلا
جسدا له خوار فقالوا هذا الهكم واله موسى فنسي ﴿٨٨﴾ افلا
يرون الا يرجع اليهم قولا ولا يملك لهم ضرا ولا نفعا ﴿٨٩﴾
ولقد قال لهم هرون من قبل يقوم انما فتنتم به وان
ربكم الرحمن فاتبعوني واطيعوا امري ﴿٩٠﴾ قالوا لن نبرح
عليه عكفين حتى يرجع الينا موسى ﴿٩١﴾ قال يهرون ما
منعك اذ رايتهم ضلوا ﴿٩٢﴾ الا تتبعن افعصيت امري ﴿٩٣﴾
قال يبنؤم لا تاخذ بلحيتي ولا براسي اني خشيت ان
تقول فرقت بين بني اسراءيل ولم ترقب قولي ﴿٩٤﴾ قال
فما خطبك يسامري ﴿٩٥﴾ قال بصرت بما لم يبصروا به
فقبضت قبضة من اثر الرسول فنبذتها وكذلك سولت
لي نفسي ﴿٩٦﴾ قال فاذهب فان لك في الحيوة ان تقول لا
مساس وان لك موعدا لن تخلفه وانظر الى الهك الذي
ظلت عليه عاكفا لنحرقنه ثم لننسفنه في اليم نسفا ﴿٩٧﴾

منزل ٤

87. "మేము నీకు చేసిన వాగ్దానమునకు వ్యతిరేకము మా అధికారముతో చేయలేదు. కాని ఫిరౌను జనుల నగల భారము మాపై నుండెను. కావున దానిని (అగ్నిలో) వేసితిమి. ఆ పిదప ఈ విధముగ సామిరీ కూడ వేసెను" అని వారు పలికిరి. 88. ఆ పిదప సామిరీ, వారి కొఱకు వట్టి శరీరము గల ఒక అవు దూడను చేసి చూపెను. అందు శబ్దముండెను. ఆ పిదప "ఇదే మీ దేవుఁడు. మఱియు మూసా దేవుఁడు. మూసా మఱచి పోయెను" అని వారు పలుకసాగిరి. 89. అది వారియే మాటకైనను ప్రత్యుత్తర మిచ్చుట లేదు అనియు, అది వారికి కీడు గాని మేలుగాని చేయఁజాలదు అనియు వారికి గోచరించుట లేదా? 90. ముందే హారూను వారితో "నాజనులార! మీరు అవుదూడ వలన దుర్మార్గమున పడితిరి. నిశ్చయముగ మీ ప్రభువు అమితదయాళువు. కావున నన్ను అనుసరింపుఁడు. నా మాట వినుఁడు" అని పలికియుండెను. 91. "మూసా తిరిగి మా వద్దకు వచ్చునంత వఱకు మేము దానివద్దనే కూర్చుండి యుందుము" అని వారు బదులు పలికిరి. 92:93. "ఓ హారూను! వారు దుర్మార్గములో పడినది నీవు చూచినపుడు నా వద్దకు రాకుండుటకై నిన్నెద్ది ఆటంకపఱచెను. ఏమి నీవు నా మాటకు వ్యతిరేకముగ చేసితివా" అని మూసా అడిగెను. 94. "ఓ నా తల్లి కుమారుఁడా! నా గడ్డమును నా తలను పట్టుకొనకుము. ఇస్రాయీలియులలో విభేదములు కల్పించితివి. నా ఆజ్ఞను పాటింపకపోయితివి అని నీవు చెప్పెదవు అని నేను భయపడితిని" అని హారూను పలికెను. 95. "ఓ సామిరీ! నీ విషయమేమి? అని మూసా పలికెను. 96. "ఇతరులు చూడనిది నేను చూచితిని. ఆ పిదప (దేవునిచే) పంపఁబడిన దాని పాదముల జాడనుండి ఒక పిడికెడు (మన్ను) ఎత్తికొంటిని. ఆ పిదప దానిని (దూడ శరీరములో) వేసితిని. ఇట్లు నా యాత్మకు బాగుగ తోఁచెను" అని సామిరీ పలికెను. 97. అపుడు మూసా "నీవు పొమ్ము. నీ జీవిత కాలమంతయు "నన్ను తాఁకవద్దు" అని పలుకు చుందువు. నీ కొఱకు మన వాగ్దానమున్నది. అది ఎన్నఁటికిని నిన్ను తప్పిపోదు. నీ దేవుని చూడుము. నీవు దానియొద్ద కూర్చుండు చుంటివి. చూడుము. మేము దానిని కాల్చివేయుదుము. పిమ్మట దానిని సముద్రములో పాఱవేసెదము.

98. ఇన్నమా-ఇలాహు-కుముల్లా-హుల్లజీ-లా-ఇలాహ-
ఇల్లా-హువ-వసితే-కుల్ల-షైఇన్-ఇల్మా. 99. కజా-లిక-
నఖుస్సు-అలైక-మిన్-అమ్బాఇ-మాఖద్-సబఖ-వఖద్-
ఆతైనాక-మిల్-లదున్నా-జిక్రా. 100. మన్-అఅ-రజ-
అన్హు-ఫఇన్నహూ-యహ్-మిలు-యౌమల్-ఖియా-మతి-
విజ్రా. 101. ఖాలిదీన-ఫీహి. వ-సాఅ-లహుమ్-యౌమల్-
ఖియా-మతి-హిమ్లా. 102. యౌమ-యున్-ఫఖు-ఫిస్-
సూరి-వ-నహ్-షురుల్-ముజ్-రిమీన-యౌ-మ ఇజిన్-
జుర్ఖా. 103. యత-ఖా-ఫతూన-బైనహుమ్-ఇల్-లబిస్-
తుమ్-ఇల్లా-అశ్రా. 104. నహ్ను-అఅ-లము-బిమా-
యఖూ-లూన-ఇజ్-యఖూలు-అమ్-సలు-హుమ్-తరీ-
ఖతన్-ఇన్-ల-బిస్తుమ్-ఇల్లా-యౌమా. 105. వ-యస్-
అలూనక-అనిల్-జిబాలి-ఫఖుల్-యన్-సిఫుహా-రబ్బీ-
నస్-ఫా. 106. ఫ-యజేరుహా-ఖా-అన్-సఫ్-సఫా. 107.
లా-తరా-ఫీహా-ఇవ-జన్-వలా-అమ్తా 108. యౌమ-
ఇజిన్-యత్-తబి-ఊనద్-దాఇయ-లా-ఇవజ-లహూ వ-
ఖష-అతిల్-అస్-వాతు-లిర్-రహ్మాని-ఫలా-తస్-మఉ-
ఇల్లా-హమ్సా. 109. యౌ-మ ఇజిన్-లాతన్-ఫ-ఉష్-షఫా-
అతు-ఇల్లా-మన్-అజిన-లహుర్ ర్రహ్మాను-వ-రజియ-
లహూ-ఖౌలా. 110. యఅ-లము-మా-బైన-ఐదీ-హిమ్-
వమా-ఖల్-ఫహుమ్-వలా-యుహీ-తూన-బిహీ-ఇల్మా. 111.
వ-అనతిల్-వుజూహు-లిల్-హయ్యిల్-ఖయ్యూమి. వఖద్-
ఖాబ-మన్-హమల-జుల్మా. 112. వమన్-యఅ-మల్-
మినస్-సాలి-హాతి-వ-హువ-మూమినున్-ఫలా-యఖాఫు-
జుల్మన్-వలా-హజ్మా. 113. వ-కజాలిక-అన్-జల్నాహు-
ఖుర్-ఆనన్-అరబియ్యన్-వ-సర్రఫ్నా-ఫీహి-మినల్-వ-
ఈది ల-అల్లహుమ్-యత్త-ఖూన-ఔ-యుహ్-దిసు-
లహుమ్-జిక్రా.

قال الم ١٦ ٣٢٠ طٰهٰ ٢٠

إِنَّمَآ إِلٰهُكُمُ اللّٰهُ الَّذِي لَآ إِلٰهَ إِلَّا هُوَ ۚ وَسِعَ كُلَّ شَيْءٍ عِلْمًا ﴿٩٨﴾ كَذٰلِكَ
نَقُصُّ عَلَيْكَ مِنْ أَنۢبَآءِ مَا قَدْ سَبَقَ ۚ وَقَدْ اٰتَيْنٰكَ مِنْ لَّدُنَّا
ذِكْرًا ﴿٩٩﴾ مَنْ أَعْرَضَ عَنْهُ فَإِنَّهُ يَحْمِلُ يَوْمَ الْقِيٰمَةِ وِزْرًا ﴿١٠٠﴾ خٰلِدِينَ
فِيهِ ۖ وَسَآءَ لَهُمْ يَوْمَ الْقِيٰمَةِ حِمْلًا ﴿١٠١﴾ يَّوْمَ يُنْفَخُ فِي الصُّورِ وَنَحْشُرُ
الْمُجْرِمِينَ يَوْمَئِذٍ زُرْقًا ﴿١٠٢﴾ يَّتَخَافَتُونَ بَيْنَهُمْ إِنْ لَّبِثْتُمْ إِلَّا
عَشْرًا ﴿١٠٣﴾ نَحْنُ أَعْلَمُ بِمَا يَقُولُونَ إِذْ يَقُولُ أَمْثَلُهُمْ طَرِيقَةً إِنْ
لَّبِثْتُمْ إِلَّا يَوْمًا ﴿١٠٤﴾ وَيَسْـَٔلُونَكَ عَنِ الْجِبَالِ فَقُلْ يَنْسِفُهَا رَبِّي نَسْفًا ﴿١٠٥﴾ ع ١٥/١٤
فَيَذَرُهَا قَاعًا صَفْصَفًا ﴿١٠٦﴾ لَّا تَرٰى فِيهَا عِوَجًا وَّلَآ أَمْتًا ﴿١٠٧﴾ يَوْمَئِذٍ
يَّتَّبِعُونَ الدَّاعِيَ لَا عِوَجَ لَهُ ۚ وَخَشَعَتِ الْأَصْوَاتُ لِلرَّحْمٰنِ
فَلَا تَسْمَعُ إِلَّا هَمْسًا ﴿١٠٨﴾ يَوْمَئِذٍ لَّا تَنْفَعُ الشَّفَاعَةُ إِلَّا مَنْ أَذِنَ
لَهُ الرَّحْمٰنُ وَرَضِيَ لَهُ قَوْلًا ﴿١٠٩﴾ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ
وَلَا يُحِيطُونَ بِهِ عِلْمًا ﴿١١٠﴾ وَعَنَتِ الْوُجُوهُ لِلْحَيِّ الْقَيُّومِ ۖ وَقَدْ
خَابَ مَنْ حَمَلَ ظُلْمًا ﴿١١١﴾ وَمَنْ يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ وَهُوَ مُؤْمِنٌ
فَلَا يَخٰفُ ظُلْمًا وَّلَا هَضْمًا ﴿١١٢﴾ وَكَذٰلِكَ أَنْزَلْنٰهُ قُرْاٰنًا عَرَبِيًّا وَّ
صَرَّفْنَا فِيهِ مِنَ الْوَعِيدِ لَعَلَّهُمْ يَتَّقُونَ أَوْ يُحْدِثُ لَهُمْ ذِكْرًا ﴿١١٣﴾

منزل ٤

98. మీ దేవుఁడు అల్లా! మాత్రమే. అతఁడు దప్ప వేఱు పూజ్యుఁడు లేఁడు. అతఁడు సర్వము తెలసినవాఁడు" అని పలికెను. 99. ఇటులే పూర్వము గడచిన వారి వృత్తాంతములు నీకు తెలపుచుందుము. మేము మా వద్ద నుండి నీకు బోధగల గ్రంథమొసంగితిమి. 100. ఎవరు దానిని తిరస్కరింతురో వారు పునరుత్థాన దినమున (పాపముల) భారము మోసికొని యుందురు. 101. అందే వారు చిరకాల ముందురు. ఆ భారము మోయుట పునరుత్థాన దినమున వారికి చాల చెడ్డదిగ నుండును. 102. కొమ్ము ఊఁదఁబడు దినమున మేము పాపులను నీల నేత్రములుగల వారలగఁ జేర్పు దినమున 103. వారు ఒకరితోనొకరు మెల్లగా "మీరు పది దినములు మాత్రమే యుంటిరి" అని పలుకుచుందురు. 104. వారిలో నెక్కుడు బుద్ధిమంతుఁడు "మీరు ఒక దినము మాత్రముంటిరి" అని పలుకునపుడు వారు పలుకునది మాకు బాగుగ తెలియును. 105. వారు పర్వతములను గూర్చి నిన్ను ప్రశ్నించుచున్నారు. "నా ప్రభువు వానిని రవ్వలు రవ్వలుగఁజేసి యెగుర వేయును. 106. పిమ్మట భూమిని సమమైన మైదానముగఁ జేసివేయును. 107. అందుపల్లముగాని మిట్టగాని నీవు చూడవు" అని పలుకుము. 108. ఆ దినమున అందఱును పిలుచువానిని వెంబడింతురు. వానికి వంపు ఉండదు దేవుని యెదుట అన్ని శబ్దములు అణఁగి పోవును. కావున నీవు మెల్లని శబ్దము తప్ప వేఱు వినవు. 109. ఆ దినమున ఎవ్వరి సిఫారసును పనికిరాదు. కాని దేవుఁడు ఎవరికి సెలవిచ్చునో ఎవరి మాటకు సమ్మతించునో వారి సిఫారసు పనికి వచ్చును. 110. వారి ముందు వెనుకటి విషయము లన్నియు దేవునికి తెలియును. ఆతనికి తెలిసినది వారు గ్రహింపఁజాలరు. 111. నిత్య జీవుఁడును సర్వమును కాపాడువాఁడును అగు దేవుని యెదుట అందఱి ముఖములు దీనములై వంగి పోవును. ఎవఁడు పాపభారము మోసికొనెనో వాఁడు చెడెను. 112. ఎవఁడు విశ్వాసియై సత్కార్యములు చేసెనో వాఁడు తనకు అన్యాయము జరుగునని గాని నష్టము గలుగునని గాని భీతిచెందఁడు. 113. ఇటులే ఖురానును అరబీ భాషలో పంపితిమి. వారు భయభక్తులు గలిగి యుండుటకును, లేదా వారికి బుద్ధి కలుగుటకును అందు పలు విధములుగ భయబోధనలను వివరించితిమి.

114. ఫ-త తే-లల్లా-హుల్-మలికుల్-హఖ్ఖు-వలా-
తత్రే-జల్-బిల్-ఖుర్-ఆని-మిన్-ఖబ్లి-అన్-యుఖ్జా-
ఇలైక-వహ్-యుహూ-వ-ఖుర్-రబ్బి-జిద్నీ-ఇల్మా. 115.
వల-ఖద్-అహిద్నా-ఇలా-ఆదమ-మిన్-ఖబ్లు-ఫ-నసియ-
వలమ్-నజిద్-లహూ-అజ్మా. 116. వ-ఇజ్-ఖుల్నా-లిల్-
మలా-ఇక-తిస్-జుదూ-లి-ఆదమ-ఫ-సజదూ-ఇల్లా-ఇబ్లీస
అబా. 117. ఫ-ఖుల్నా-యా-ఆదము-ఇన్న-హాజా-
అదువ్వుల్-లక-వ-లి-జౌజిక-ఫలా-యుఖ్-రిజన్న-
కుమా-మినల్-జన్నతి-ఫ-తష్ఖా. 118. ఇన్న-లక-అల్లా-
తజూఅ-ఫీహా-వలా-తఅ్రా.119. వ-అన్నక-లా-తజ్-
మఉ-ఫీహా-వలా-తజ్హా. 120. ఫ-వస్-వస-ఇలైహిష్-
షైతాను-ఖాల-యా-ఆదము-హల్-అదుల్లుక-అలా-షజ్-
రతిల్-ఖుల్ది-వ-ముల్-కిల్-లా-యబ్లా. 121. ఫ-అకలా-
మిన్హా-ఫ-బదత్-లహుమా-సౌఆతు-హుమా-వ-తఫిఖా-
యఖ్-సిఫాని-అలైహిమా-మిన్-వరఖిల్-జన్నతి-వ-అసా-
ఆదము-రబ్బహూ-ఫ-గవా. 122. సుమ్మజ్-తబాహు-
రబ్బుహూ-ఫ-తాబ-అలైహి-వ-హదా. 123. ఖాలహ్-బితా-
మిన్హా-జమీ-అన్-బఅ్-జుకుమ్-లి-బఅ్జిన్-అదువ్వున్.
ఫ-ఇమ్మా-యాతి-యన్నకుమ్-మిన్నీ-హుదన్-ఫమ-నిత్-
తబఅ-హుదాయ-ఫలా-యజిల్లు-వలా-యష్ఖా. 124. వ-
మన్-అఅ్-రజ-అన్-జిక్రీ-ఫ-ఇన్న-లహూ-మఈ-షతన్-
జన్కన్-వ-నహ్-షురుహూ-యౌమల్-ఖియామతి-అఅ్మా.
125. ఖాల-రబ్బి-లిమ-హష్-తనీ-అఅ్మా-వ-ఖద్-
కున్తు-బసీరా. 126. ఖాల-కజాలిక-అతత్క-ఆయాతునా-
ఫ-నసీ-తహా-వ-కజా-లికల్-యౌమ-తున్సా.

قال الم ١٦ ٣٢١ طٰهٰ ٢٠

11
فَتَعٰلَى اللّٰهُ الْمَلِكُ الْحَقُّ ۚ وَلَا تَعْجَلْ بِالْقُرْاٰنِ مِنْ قَبْلِ اَنْ
يُّقْضٰۤى اِلَيْكَ وَحْيُهٗ ۫ وَقُلْ رَّبِّ زِدْنِىْ عِلْمًا ﴿١١٤﴾ وَلَقَدْ عَهِدْنَاۤ
اِلٰۤى اٰدَمَ مِنْ قَبْلُ فَنَسِىَ وَلَمْ نَجِدْ لَهٗ عَزْمًا ﴿١١٥﴾ وَاِذْ قُلْنَا لِلْمَلٰۤئِكَةِ
اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْۤا اِلَّاۤ اِبْلِيْسَ ؕ اَبٰى ﴿١١٦﴾ فَقُلْنَا يٰۤاٰدَمُ اِنَّ هٰذَا
عَدُوٌّ لَّكَ وَلِزَوْجِكَ فَلَا يُخْرِجَنَّكُمَا مِنَ الْجَنَّةِ فَتَشْقٰى ﴿١١٧﴾ اِنَّ
لَكَ اَلَّا تَجُوْعَ فِيْهَا وَلَا تَعْرٰى ﴿١١٨﴾ وَاَنَّكَ لَا تَظْمَؤُا فِيْهَا وَلَا تَضْحٰى ﴿١١٩﴾
فَوَسْوَسَ اِلَيْهِ الشَّيْطٰنُ قَالَ يٰۤاٰدَمُ هَلْ اَدُلُّكَ عَلٰى شَجَرَةِ
الْخُلْدِ وَمُلْكٍ لَّا يَبْلٰى ﴿١٢٠﴾ فَاَكَلَا مِنْهَا فَبَدَتْ لَهُمَا سَوْاٰتُهُمَا
وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ وَّرَقِ الْجَنَّةِ ۫ وَعَصٰۤى اٰدَمُ رَبَّهٗ
فَغَوٰى ﴿١٢١﴾ ثُمَّ اجْتَبٰهُ رَبُّهٗ فَتَابَ عَلَيْهِ وَهَدٰى ﴿١٢٢﴾ قَالَ اهْبِطَا
مِنْهَا جَمِيْعًا ۢ بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ فَاِمَّا يَاْتِيَنَّكُمْ مِّنِّىْ هُدًى ۵
فَمَنِ اتَّبَعَ هُدَاىَ فَلَا يَضِلُّ وَلَا يَشْقٰى ﴿١٢٣﴾ وَمَنْ اَعْرَضَ
عَنْ ذِكْرِىْ فَاِنَّ لَهٗ مَعِيْشَةً ضَنْكًا وَّنَحْشُرُهٗ يَوْمَ الْقِيٰمَةِ
اَعْمٰى ﴿١٢٤﴾ قَالَ رَبِّ لِمَ حَشَرْتَنِىْۤ اَعْمٰى وَقَدْ كُنْتُ بَصِيْرًا ﴿١٢٥﴾
قَالَ كَذٰلِكَ اَتَتْكَ اٰيٰتُنَا فَنَسِيْتَهَا ۚ وَكَذٰلِكَ الْيَوْمَ تُنْسٰى ﴿١٢٦﴾

ع ١١ ١٥

منزل ۴

114. కావున సత్యమైన ప్రభువగు దేవు(డు సర్వాధికు(డు. నీకు ఖురాను సందేశము పూర్తిగ వచ్చు వఱకు దాని( గూర్చి తొందర పడకుము. ఓ నా ప్రభువా! నా జ్ఞానమును హెచ్చింపుము అని వే(డుకొనుము. 115. ఇంతకు పూర్వము మేము ఆదమునకు ఒక ఆజ్ఞచేసి యుంటిమి. పిమ్మట అత(డు మఱచిపోయెను. మాకు అతని యందు స్థిరత్వము కన(బడలేదు. 116. మేము దేవదూతలతో "మీరు ఆదమునకు సాష్టాంగపడు(డు" అని పలికినపుడు వారందఱు సాష్టాంగపడిరి. కాని ఇబ్లీసు తిరస్కరించెను. 117. ఆ పిదప "ఓ ఆదము! ఈత(డు నీకును నీ భార్యకును శత్రువు. కావున మిమ్ములను స్వర్గము నుండి తొల(గింపకూడదు. అటులైనచో నీవు కష్టపడుదువు. 118. స్వర్గమందు నీవు ఆ(కలిగొనవు. దిగంబరు(డవుకావు. 119. అందు నీకు దాహము కలుగదు. మఱియు నీకు ఎండ తగులదు" అని మేము చెప్పితిమి. 120. ఆ పిదప సైతాను ఆదము మనస్సులోకల(తలు కల్గించి "ఓ ఆదము శాశ్వత జీవితము కలిగించు వృక్షమును నశింపని రాజ్యమును నీకు చూపుదునా" అని పలికెను. 121. ఆ పిదప వారిద్దఱును ఆ వృక్షము నుండి (ఫలమును) భక్షింప(గనే వారిద్దఱి మర్మాంగములు వారికి కన(బడసాగెను. వారిద్దఱు తమ అంగములపై స్వర్గమందలి యాకులను అంటింపసాగిరి. ఆదము తన ప్రభువు నాజ్ఞను అతిక్రమించి దారి తప్పిపోయెను. 122. ఆ పిదప అతని ప్రభువు అతని నెన్నుకొని అతని క్షమాపణ అంగీకరించి సన్మార్గమునందుంచెను. 123. "అందుండి మీరిద్దఱును దిగిపొండు. మీరు ఒకరికొకరు శత్రువులగుదురు. మరల మీ వద్దకు నా వద్దనుండి సన్మార్గ బోధ వచ్చినపుడు ఎవ(డు నా మార్గము ననుసరించునో అత(డు దారి తప్పిపో(డు. మఱియు దౌర్భాగ్యు(డు కా(డు. 124. ఎవ(డు నా ధ్యానమును వీడి మరలిపోవునో వానికి కష్టజీవనము లభించును. తీర్పుదినమందు వానిని గ్రుడ్డి వాని(గ(జేసి లేపుదుము" అని దేవు(డు పలికెను. 125. "ఓ నా ప్రభువా! నన్ను గ్రుడ్డి వాని(గ(జేసి యేల లేపితివి. నేను కన్నులు గలవా(డనుగ నుంటిని" అని పలుకును. 126. "ఇటులే (నీవు వర్తించితివి). నీ వద్దకు మా సూచనలు రా(గా నీవు వానిని లక్ష్యపెట్టకపోయితివి. ఇటులే ఈ దినము నిన్ను మఱచి పోవుదుము" అని దేవు(డు పలుకును.

127, వ-కజాలిక-నజ్ జీ-మన్-అస్-రఫ-వలమ్-యూమిమ్-బి-ఆయాతి-రబ్బిహీ. వల-తేజాబుల్-ఆఖిరతి-అషద్దు-వ-అబ్‌ఖా. 128. అఫ-లమ్-యహ్‌ది-లహుమ్-కమ్-అహ్-లక్నా-ఖబ్-లహుమ్-మినల్-ఖురూని-యమ్-షూన-ఫీ-మసా-కినిహిమ్-ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-ఉలిన్-నుహా. 129. వలౌ-లా-కలి-మతున్-సబఖత్-మిర్-రబ్బిక-లకాన-లిజా-మన్-వ-అజ-లుమ్-ముసమ్మా. 130. ఫస్-బిర్-తేలా-మా-యఖూ-లూన-వ-సబ్బిహ్-బి-హేమ్‌ది-రబ్బిక-ఖబ్ల-తులూ-ఇష్-షమ్‌సి-వ-ఖబ్ల-గురూ-బిహా-వ-మిన్-ఆనా-ఇల్-లైలి-ఫ-సబ్బిహ్-వ-అత్-రాఫన్-నహారి-లతేల్లక-తర్‌జా. 131. వలా-తముద్-దన్న-ఐనైక-ఇలా-మా-మత్తత్-నా-బిహీ-అజ్-వాజమ్-మిన్-హుమ్-జహ్-రతల్-హేయా-తిద్-దున్యా-లి-నఫ్-తిన-హుమ్-ఫీహి. వ-రిజ్‌ఖు-రబ్బిక-ఖైరున్-వ-అబ్‌ఖా. 132. వాముర్-అహ్‌లక-బిస్-సేలాతి-వస్-తబిర్-తేలైహా-లా-నస్-అలుక-రిజ్‌ఖన్. నహ్‌ను-నర్-జుఖుక. వల్-ఆఖి-బతు-లిత్-తఖ్‌వా. 133. వ-ఖాలూ-లౌలా-యాతీనా-బి-ఆయ-తిమ్-మిర్-రబ్బిహీ. అవ-లమ్-తా-తిహిమ్-బయ్యి-నతు-మా-ఫిస్-సుహు-ఫిల్-ఊలా. 134. వలౌ-అన్నా-అహ్-లక్నా-హుమ్-బి-అజా-బిమ్-మిన్-ఖబ్-లిహీ-ల-ఖాలూ-రబ్బనా-లౌలా-అర్-సల్త-ఇలైనా-రసూలన్-ఫనత్-తబిఅ-ఆయాతిక-మిన్-ఖబ్లి-అన్-నజిల్ల-వ-నఖ్‌జా. 135. ఖుల్-కుల్లుమ్-ముత-రబ్బి-సున్-ఫత-రబ్బసూ-ఫస-తత్-లమూన-మన్-అస్-హాబుస్-సిరాతిస్-సవియ్యి-వ-మనిహ్-తదా.



وَكَذٰلِكَ نَجْزِىْ مَنْ اَسْرَفَ وَلَمْ يُؤْمِنْ بِاٰيٰتِ رَبِّهٖ ؕ وَلَعَذَابُ
الْاٰخِرَةِ اَشَدُّ وَاَبْقٰى ﴿١٢٧﴾ اَفَلَمْ يَهْدِ لَهُمْ كَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنَ
الْقُرُوْنِ يَمْشُوْنَ فِىْ مَسٰكِنِهِمْ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِى النُّهٰى ﴿١٢٨﴾ ع ١٣/١٦
وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَكَانَ لِزَامًا وَّاَجَلٌ مُّسَمًّى ﴿١٢٩﴾
فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ الشَّمْسِ
وَقَبْلَ غُرُوْبِهَا ۚ وَمِنْ اٰنَآئِ الَّيْلِ فَسَبِّحْ وَاَطْرَافَ النَّهَارِ
لَعَلَّكَ تَرْضٰى ﴿١٣٠﴾ وَلَا تَمُدَّنَّ عَيْنَيْكَ اِلٰى مَا مَتَّعْنَا بِهٖۤ اَزْوَاجًا
مِّنْهُمْ زَهْرَةَ الْحَيٰوةِ الدُّنْيَا ۙ لِنَفْتِنَهُمْ فِيْهِ ؕ وَرِزْقُ رَبِّكَ
خَيْرٌ وَّاَبْقٰى ﴿١٣١﴾ وَاْمُرْ اَهْلَكَ بِالصَّلٰوةِ وَاصْطَبِرْ عَلَيْهَا ؕ لَا
نَسْئَلُكَ رِزْقًا ؕ نَحْنُ نَرْزُقُكَ ؕ وَالْعَاقِبَةُ لِلتَّقْوٰى ﴿١٣٢﴾ وَقَالُوْا
لَوْلَا يَاْتِيْنَا بِاٰيَةٍ مِّنْ رَّبِّهٖ ؕ اَوَلَمْ تَاْتِهِمْ بَيِّنَةُ مَا فِى الصُّحُفِ
الْاُوْلٰى ﴿١٣٣﴾ وَلَوْ اَنَّاۤ اَهْلَكْنٰهُمْ بِعَذَابٍ مِّنْ قَبْلِهٖ لَقَالُوْا
رَبَّنَا لَوْلَاۤ اَرْسَلْتَ اِلَيْنَا رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ مِنْ قَبْلِ
اَنْ نَّذِلَّ وَنَخْزٰى ﴿١٣٤﴾ قُلْ كُلٌّ مُّتَرَبِّصٌ فَتَرَبَّصُوْا ۚ
فَسَتَعْلَمُوْنَ مَنْ اَصْحٰبُ الصِّرَاطِ السَّوِيِّ وَمَنِ اهْتَدٰى ﴿١٣٥﴾ ع ١٤/١٧



127. ఇటులే ఎవఁడు మితిమీఱి పోయి తన ప్రభువు సూచనలను విశ్వసింపఁడో వానిని శిక్షింతుము. పరలోకములోని శిక్ష చాల కఠినమైనది. శాశ్వతముగ నుండునది.128. వీరికి పూర్వము గడచిన అనేక సంఘములను మేము నాశముచేసి యున్నాము. వీరు వారు నివాస స్థలములందు కూడ తిరుగుచున్నారు. ఏమి? దీనివలన నైన వీరికి బుద్ధి రాలేదా! ఇందు బుద్ధిమంతులకు సూచనలు గలవు. 129. 'నీ ప్రభువు నుండి ఒక మాట కాక యున్నచో, ఒక గడువు నియమింపక యున్నచో, తప్పక శిక్ష కలిగి యుండెడిది. 130.కావున వారు పలుకు మాటలకు నీవు ఓర్పు వహింపుము. సూర్యోదయము కాక మునుపును సూర్యాస్తమానము కాక మునుపును నీ ప్రభువు పవిత్రతను కొనియాడుము. రాత్రివేళలందు పగటి హద్దులందును ప్రార్థింపుము. నీవు సంతస మొందెదవు. 131. మేము వారిలో పలువిధములైన జనులకు, వారిని పరీక్షించుటకుఁగాను, వారు అనుభవించుటకై యొసంగిన ఇహలోక జీవిత శోభను నీవు కన్నెత్తియైన చూడకుము. నీ ప్రభువు ఒసంగినది చాల శ్రేష్టమైనది. శాశ్వతముగ నుండునది. 132. నీ యింటి వారిని నమాజును గూర్చి యాజ్ఞాపింపుము. నీవును దానియందు స్థిరముగ నుండుము. మేము నిన్ను ఆహారము అడుగము. మేము నీకు ఆహార మొసంగుచున్నాము. మఱియు భక్తికే మంచి ఫలితమున్నది. 133. ఇతఁడు (ప్రవక్త) తన ప్రభువు నుండి మా వద్దకు ఏదైన ఒక సూచన ఎదులకు తీసికొనిరాఁడు అని వారు పలుకుదురు. ఏమి? పూర్వ గ్రంథములలోని సూచన వారి వద్దకు రాలేదా! 134. మేము ఖురాను పంపక పూర్వమే వారికి ఏదైన శిక్ష విధించి వారిని నశింపఁజేసి యుంటిమేని వారు "ఓ మా ప్రభువా! మేము అగౌరవమొంది అవమానితులముకాక మునుపే నీవు మా వద్దకు ఏల? ప్రవక్తను పంపకుంటివి. మేము నీ (ధర్మము)ల ననుసరించి యుందుము గదా!" అని పలికియుందురు. 135. ప్రతియొక్కఁడును వేచియున్నాఁడు. కావున మీరును వేచి యుండుఁడు. ఎవరు సన్మార్గులో ఎవరు మార్గము పొందిరో మీరు శీఘ్రముగ తెలిసికొనఁగలరు" అని ఓ ప్రవక్తా! పలుకుము.